క్లుప్తంగా

భగత్‌సింగ్‌నగర్ కాలనీ సమస్యలు పరిష్కరించాలి

మందమర్రిరూరల్: మందమర్రి మున్సిపాలిటీ పరిధిలోని భగత్‌సింగ్‌నగర్‌లో నెలకొన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతూ మంగళవారం కాలనీవాసులు మున్సిపల్ కమిషనర్ గద్దె రాజుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షం కురిసినప్పుడల్లా కాలనీలోని ఇళ్లలోకి మురుగునీరు వచ్చి చేరుతోందన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో రాయబారపు వెంకన్న, రసూల్, కిరణ్, అకీమ్, తదితరులు ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

కోటపల్లి: మండలంలోని వివిధ గ్రామాల లబ్ధిదారులకు మంజూరైన రూ.లక్షా ఐదువేల చెక్కులను మంగళవారం వైస్ఎంపీపీ వాల శ్రీనివాసరావు అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీకోఆప్షన్ మెంబర్ అజ్గర్, పీఏసీఎస్ చైర్మన్ సాంబగౌడ్, మండల అధ్యక్షుడు ఓదెలు, యూత్ అధ్యక్షుడు విద్యాసాగర్, నాయకులు గాదె శ్రీనివాస్, బాపు, భాస్కర్‌రెడ్డి, సంపత్, అనిల్, రవి, జంపయ్య, సాగర్ పాల్గొన్నారు.

ప్రైవేటు సెక్యూరిటీ గార్డుల సమస్యలు పరిష్కరించాలి

శ్రీరాంపూర్: సింగరేణిలో పనిచేస్తున్న ప్రైవేటు సెక్యూరిటీ గార్డుల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ముస్కె సమ్మయ్య డిమాండ్ చేశారు. మంగళవారం ఎస్అండ్‌పీసీ కార్యాలయం వద్ద ఆయన మాట్లాడుతూ హైపవర్ కమిటీ వేతనాలు చెల్లించాలని, ప్రతీ సంవత్సరం సీఎంపీఎఫ్ చీటీలు ఇవ్వాలని, చలికాలంలో గర్మికోట్లు, వర్షాకాలంలో రెయిన్ కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ బ్రాంచి ఉపాధ్యక్షుడు రాచర్ల చంద్రమోహన్, నాయకులు బూర వీరేశం పాల్గొన్నారు.

ఉగాది పురస్కారానికి ఎంపిక

మంచిర్యాలఅర్బన్: మంచిర్యాల విశ్వనాథస్వామి దేవస్థానం అర్చకుడు గోవర్ధనం భట్టాచార్య ఉగాది పురస్కారానికి ఎంపికయ్యారు. ఈ నెల 22న రవీంద్రభారతీలో జరిగే కార్యక్రమంలో ఉగాది పురస్కారం అందుకోనున్నారు. ఎంపిక పట్ల ఈవో ముక్తారవి, అర్చకులు నరహరిశర్మ, బాలక్రిష్ణ హర్షం వ్యక్తం చేశారు.

'భయంతోనే బీఆర్ఎస్ నాయకులపై ఈడీ దాడులు'

జన్నారం: దేశంలో ప్రజల అభిమానం చూరగొంటున్న బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందనే భయంతోనే కేంద్ర ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులపై ఈడీ దాడులు చేయిస్తోందని రైతుబంధు సమితి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుర్రం రాజారాంరెడ్డి ఆరోపించారు. మంగళవారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సమావేశంలో పీఏసీఎస్ అధ్యక్షుడు రమేశ్, వైస్ ఎంపీపీ వినయ్‌కుమార్, ఏఎంసీ వైస్ చైర్మన్ రాజేశ్‌యాదవ్, డైరెక్టర్లు భరత్‌కుమార్, నర్స గౌడ్, మాజీ చైర్మన్ సతీశ్‌కుమార్, పొనకల్ సర్పంచ్ జక్కు భూమేశ్, ఉప సర్పంచ్ శ్రీనివాస గౌడ్, పార్టీ ప్రధాన కార్యదర్శి జనార్దన్, నాయకులు సురేశ్, శంకర్, లచ్చన్న, శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఏఐసీసీ కోఆర్డినేటర్‌గా తిరుపతి

దండేపల్లి: ఏఐసీసీ కోఆర్డినేటర్‌గా దండేపల్లి మండలం అల్లీపూర్‌కు చెందిన కొట్నాక తిరుపతి నియామకమయ్యారు. ఈమేరకు కమిటీ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ మంగళవారం నియామక పత్రం జారీ చేశారు. నియామకానికి కృషి చేసిన మాజీ ఎమ్మెల్సీ ప్రేంసాగర్‌రావు, కమిటీ వైస్ ప్రెసిడెంట్ బెల్లనాయక్‌కు తిరుపతి కృతజ్ఞతలు తెలిపారు.

ముందస్తు ఉగాది వేడుకలు


కోటపల్లి: ఉగాది పచ్చడి తయారు చేస్తున్న విద్యార్థులు


లక్సెట్టిపేట: పూజలు చేస్తున్న ప్రిన్సిపాల్


మందమర్రిరూరల్: ఉగాది పచ్చడి పంపిణీ చేస్తున్న ఉపాధ్యాయులు



మంచిర్యాలఅర్బన్: సంప్రదాయ దుస్తుల్లో శ్రీచైతన్య విద్యార్థులు

జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో మంగళవారం ముందస్తు ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో అలరించారు. షడ్రుచులతో తయారు చేసిన పచ్చడిని తయారుచేసి విద్యార్థులకు పంపిణీ చేశారు. పండుగ విశిష్టతపై విద్యార్థులకు వివరించారు. విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు, కవి సమ్మేళనం నిర్వహించారు. అనంతరం అధ్యాపకులు పంచాంగ శ్రవణం చేశారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో పండుగ వాతావరణం నెలకొంది.

మంచిర్యాలఅర్బన్/మందమర్రిరూరల్/కోటపల్లి/లక్సెట్టిపేట

'కంటి వెలుగు' వినియోగించుకోవాలి

- మంచిర్యాల ఎమ్మెల్యే దివాకర్‌రావు

మంచిర్యాలటౌన్: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని 28వ వార్డు వికాస్‌నగర్‌లో మంగళవారం కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నయనానందకరంగా ఉండాలనేదే రాష్ట్ర ప్రభుత్వం, సీఎం కేసీఆర్ ధ్యేయమని, కంటి సమస్యల పరిష్కారం కోసమే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య, వార్డు కౌన్సిలర్ పల్లపు సాయి భార్గవి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

రైల్వే అండర్‌బ్రిడ్జి పరిశీలన


బ్రిడ్జిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే దివాకర్‌రావు

మంచిర్యాలటౌన్: పట్టణంలోని హమాలివాడ వద్ద నిర్మించిన రైల్వే అండర్‌బ్రిడ్జిని మంగళవారం ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య, యువ నాయకులు నడిపెల్లి విజిత్‌రావు, వార్డు కౌన్సిలర్లు పోరెడ్డి రాజు, సురేశ్ బల్దువా, సుదమల్ల హరికృష్ణ, అంకం నరేశ్, తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు ఐదో కేటగిరీ వేతనం చెల్లించాలి

శ్రీరాంపూర్: సింగరేణి శ్రీరాంపూర్ స్టోర్స్‌లోని టింబర్ డిపోలో పని చేస్తున్న కార్మికులందరికి 5వ కేటగిరీ వేతనం చెల్లించాలని హెచ్ఎమ్మెస్ శ్రీరాంపూర్ బ్రాంచి కార్యదర్శి తిప్పారపు సారయ్య డిమాండ్ చేశారు. మంగళవారం నిర్వహించిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. 30 ఏళ్లుగా శ్రమ దోపిడికి గురిచేస్తున్నారన్నారు. మహిళా కార్మికులకు విశ్రాంతి గదులు, వాష్‌రూంలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయూనియన్ కేంద్ర ఉపాధ్యక్షుడు అనిల్‌రెడ్డి, సెంట్రల్ కార్యదర్శి గోళ్ల సత్యనారాయణ, నాయకులు నామాల శ్రీనివాస్, తన్వీర్, స్వర్ణ కిరణ్‌రెడ్డి పాల్గొన్నారు.

కార్మికులు స్వీయ రక్షణతో పని చేయాలి

శ్రీరాంపూర్: ప్రతీ ఉద్యోగి స్వీయ రక్షణతో పని చేయాలని బెల్లంపల్లి రీజియన్ జీఎం(సేఫ్టీ) జాన్ ఆనంద్ అన్నారు. మంగళవారం ఆర్కే 7 గనిపై సేఫ్టీ మేనేజ్‌మెంట్ ప్లాన్‌పై సదస్సు నిర్వహించారు. సేఫ్టీ మేనేజ్‌మెంట్ ప్లాన్ ప్రకారం పనిచేస్తే ఎలాంటి ప్రమాదాలు జరుగవన్నారు. ఏరియా జీఎం బీ సంజీవరెడ్డి మాట్లాడుతూ రక్షణ అనేది నిత్యకృత్యంగా ఉండాలన్నారు. రక్షణతో కూడిన ఉత్పత్తి మాత్రమే కంపెనీకి శ్రేయస్కరమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ ఏజెంట్ సత్యనారాయణ, గని మేనేజర్ సాయి ప్రసాద్, రక్షణాధికారి రవిశంకర్, సంక్షేమ అధికారి శాంతన్, వెంటిలేషన్ అధికారి జగదీశ్వర్‌రావు, టీబీజీకేఎస్ ఫిట్ సెక్రెటరీ మెండె వెంకటి, నాయకులు అశోక్, తొంగల రమేశ్, ప్రవీణ్ పాల్గొన్నారు.

రామకృష్ణాపూర్: మందమర్రి ఏరియాలోని ఆర్‌కే1ఏ గనిపై మంగళవారం రక్షణపై కార్మికులకు అవగాహన కల్పించారు. పనిస్థలాల్లో అప్రమత్తంగా ఉండటం ద్వారా ప్రమాదాలను అరికట్టవచ్చని బెల్లంపల్లి రీజియన్ సేఫ్టీ జీఎం జాన్ ఆనంద్ కార్మికులకు వివరించారు. కార్యక్రమంలో రెస్క్యూ స్టేషన్ ఇన్‌చార్జి రామ్మోహన్, గని మేనేజర్ శ్రీధర్‌రావు, రక్షణాధికారి జయంత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలు పూలబాటలు కావాలి

జన్నారం: ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థులకు పూలబాటలు కావాలని, పేద విద్యార్థులకు చక్కని విద్యను అందించేందుకు కృషి చేయాలని ప్రముఖ వైద్యురాలు సహస్రరెడ్డి అన్నారు. మంగళవారం జన్నారం మండలం మురిమడుగు మాజీ ఎంపీటీసీ దివంగత మురళీధర్‌రావు, శోభాదేవి జ్ఞాపకార్థం ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు ఆర్‌వో ప్లాంట్, వాటర్ ఫ్రీజర్ విరాళంగా అందజేశారు. పాఠశాల హెచ్ఎం కొమురయ్య, గ్రామ పెద్దలు ఉట్కూరి శ్రీనివాసరెడ్డి, కమలాకర్‌రావు, పాఠశాల చైర్మన్ రాజన్న, మాజీ సర్పంచ్ గోలి రాంచందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు అనుముల రాజన్న, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య


మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిన్నయ్య

బెల్లంపల్లిరూరల్: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు. మంగళవారం బెల్లంపల్లి మండలం బుధాకలాన్‌లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని చిన్నయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల కళ్లల్లో వెలుగులు నింపేందుకు ప్రభుత్వం రెండో విడత కంటి వెలుగు శిబిరాలను ఏర్పాటు చేసిందన్నారు. ప్రతిఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ సత్యనారాయణ, ఎంపీపీ శ్రీనివాస్, సర్పంచ్ లక్ష్మీ, ఎంపీటీసీ అంకు, పీహెచ్‌సీ వైద్యుడు అనీష్, హెచ్‌ఈవో సమ్మయ్య, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తిచేయాలి

బెల్లంపల్లిరూరల్: గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు. బుధాకలాన్ శివారులోని బృహత్ పల్లెప్రకృతి వనంలో చేపడుతున్న పనులను పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పనులు నాణ్యతతో చేపట్టాలన్నారు. మొక్కలు విరివిగా నాటి బాధ్యతగా సంరక్షించాలని సూచించారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు, నాయకులు పాల్గొన్నారు.

రూ.11.50 కోట్లతో బీటీ రోడ్లు

తాండూర్: బెల్లంపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల్లో బీటీ రోడ్ల నిర్మాణానికి రూ.11.50 కోట్ల నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య తెలిపారు. త్వరలోనే టెండర్లను పిలిచి సత్వరం పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఎంపీపీ ప్రణయ్‌కుమార్, జెడ్పీటీసీ బానయ్య, బీఆర్ఎస్ నాయకులు దత్తుమూర్తి, దత్తాత్రేయరావు, పురుషోత్తంగౌడ్ పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

తాండూర్: మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే చిన్నయ్య 58 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. జెడ్పీ వైస్‌చైర్మన్ సత్యనారాయణ, ఎంపీపీ ప్రణయ్‌కుమార్, జెడ్పీటీసీ బానయ్య, వైస్ ఎంపీపీ దాగం నారాయణ పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రిలో పారిశుధ్యం మెరుగుపడాలి

- కలెక్టర్ బదావత్ సంతోష్


ఆస్పత్రిలో వార్డును పరిశీలిస్తున్న కలెక్టర్

మంచిర్యాలటౌన్: ప్రభుత్వ ఆస్పత్రిలో పారిశుధ్యం మెరుగుపడేలా ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిని మంగళవారం తనిఖీ చేశారు. పలు వార్డులు, పరిసరాలను పరిశీలించారు. రోగులకు మెరుగైన వైద్య సేవలతోపాటు, పోషకాహారం అందించాలని ఆదేశించారు. ఎలాంటి ఫిర్యాదులు లేకుండా పనులను పర్యవేక్షించాలని, వైద్యాధికారులు, వైద్య సిబ్బంది సమయపాలన పాటించి, సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రోగుల ఆరోగ్య రక్షణకు తగిన చర్యలను తీసుకుని, మూత్రశాలలు, శౌచాలయాలు, తాగునీటి సౌకర్యాలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తెలిపారు. మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన మహిళా ఆరోగ్యం కార్యక్రమంలో భాగంగా అందించే వైద్య సేవలు, జిల్లా ఆసుపత్రికి సిఫారసుపై వచ్చే వారికి అందిస్తున్న వైద్య సేవలపై అధికారులతో సమీక్షించారు. జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుబ్బరాయుడు, డాక్టర్ అరవింద్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హరిశ్చందర్‌రెడ్డి పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక

బెల్లంపల్లి: బెల్లంపల్లికి చెందిన ప్రభుత్వ వ్యాయామ ఉపాధ్యాయుడు గుండం లక్ష్మణ్ జాతీయస్థాయి జావెలిన్‌త్రో పోటీలకు ఎంపికయ్యాడు. మహారాష్ట్రలోని పుణేలో ఈ నెల 25 నుంచి 28 వరకు నిర్వహించనున్న పోటీల్లో పాల్గొననున్నాడు. మంగళవారం స్థానిక స్కైజిమ్ నిర్వాహకులు, సహచర క్రీడాకారులు లక్ష్మణ్‌ను సత్కరించారు. కార్యక్రమంలో స్కైజిమ్ ట్రైనర్ సదానందం, క్యారమ్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి టి.రాజన్న, జిమ్ సభ్యులు నగేష్, దినేష్‌కుమార్, వంగ రాములు, కిష్టస్వామి, భరత్ పాల్గొన్నారు.

తైబజార్ వేలం

బెల్లంపల్లి: 2023–24 ఆర్థిక సంవత్సరానికిగానూ పట్టణంలోని తైబజార్‌కు మంగళవారం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో వేలం నిర్వహించారు. 20 మంది పాల్గొనగా ఎల్ల శ్రీనివాస్ రూ.13.11లక్షలకు వేలంలో దక్కించుకున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేత, కమిషనర్ ఆకుల వెంకటేశ్ ప్రకటించారు. కార్యక్రమంలో మున్సిపల్ రెవెన్యూ అధికారి భుజంగరావు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సర్వర్, సీనియర్ అసిస్టెంట్ రాజేందర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

సింగరేణిలో క్రీడలకు ప్రాధాన్యం

మందమర్రిరూరల్: సింగరేణి సంస్థ క్రీడలకు ప్రాధాన్యం ఇస్తుందని మందమర్రి ఏరియా జీఎం చింతల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం సాయంత్రం స్థానిక సింగరేణి హైస్కూల్ గ్రౌండ్స్‌లో డబ్ల్యూపీఎస్అండ్ జీఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 58వ వార్షిక క్రీడలను ప్రారంభించారు. అనంతరం గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రదానం చేశారు.

ఘనంగా పోషణ పక్షోత్సవాలు


అవగాహన కల్పిస్తున్న అంగన్‌వాడీ టీచర్

మంచిర్యాలటౌన్: జిల్లా కేంద్రంలోని అశోక్‌రోడ్డు అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం పోషకాహారంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు విజయలక్ష్మి, ఎస్.పద్మ, సహాయకురాలు లత పాల్గొన్నారు.

పోషకాహారంపై అవగాహన

భీమిని: పోషణ్ పక్వాడా కార్యక్రమంలో భాగంగా కన్నెపల్లి మండలంలోని జన్కాపూర్, కన్నెపల్లి గ్రామాల్లో మంగళవారం ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఇందిరా పోషకాహారంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు సునీత, వేరోనిక, అనిత, తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలపై అవగాహన

భీమారం: మండలంలోని దాంపూర్ రెండవ అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం బాలింతలు, గర్భిణులు, కిశోర బాలికలు, మహిళలకు మిల్లెట్స్, చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ లక్ష్మి, మహిళలు పాల్గొన్నారు.

వ్యవసాయాధికారుల క్షేత్ర పర్యటన

మంచిర్యాలరూరల్(హాజీపూర్): హాజీపూర్ మండలం రాపల్లి గ్రామ శివారులోని వరి పంటలను మండల వ్యవసాయాధికారులు మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రస్తుతం వరి పంట పూతదశలో ఉన్నందున వర్షాలు అధికంగా కురిస్తే కొన్ని రకాల తెగుళ్లు వ్యాపించే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా మెడవిరుపు, గింజనల్ల మచ్చ తెగులు ఆశించి పంట నష్టాన్ని కలిగిస్తాయన్నారు. ఇందుకు ట్రిఫ్లాక్సిస్ట్రోబిన్ 25 శాతం, టెబుకోనజోల్ 50 శాతం లేదా ప్రొపికోనజోల్ 200 ఎంఎల్‌ను ఎకరానికి పిచికారీ చేయాలన్నారు. మెడవిరుపు లక్షణాలు గమనిస్తే ట్రైసైక్లజెల్, మ్యాంకోజెబ్ 500 గ్రాములు ఎకరానికి పిచికారీ చేయాలన్నారు. మండల వ్యవసాయాధికారి మార్గం రజిత పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో మహమ్మాయి పూజలు


తీగదారి పూలతో అలంకరించిన మంటపం

దండేపల్లి/చెన్నూర్‌రూరల్: విశ్వబ్రాహ్మణుల కుల దైవం శ్రీమహమ్మాయి అమ్మవారి పూజలను దండేపల్లి, చెన్నూర్ మండలాల్లోని పలు గ్రామాల్లో మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఏటా ఉగాది అమావాస్య రోజున అమ్మవారికి పూజలు ప్రారంభిస్తారు. అమ్మవారి పీఠాన్ని తీగదారి పూలతో అలంకరించి, అందులో వృత్తి పనిముట్లను పెట్టి, గోగు పూలతో పూజలు చేస్తారు. మూడు, లేదా, ఐదు రోజులు, ఈవేడుకలను జరుపుకుంటారు. ప్రతిరోజు అమ్మవారికి నైవేద్యం సమర్పిస్తారు.

అర్హులకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇవ్వాలి

మంచిర్యాలఅగ్రికల్చర్: అర్హులందరికీ డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ బీసీ జాగృతి ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేపట్టారు. అనంతరం కలెక్టరేట్ ఏవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జాగృతి జిల్లా అధ్యక్షుడు నరెడ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ డబుల్ బెడ్ రూం ఇళ్ల ఎంపికలో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు వైద్య భాస్కర్, యువజాగృతి అధ్యక్షుడు సదానందం, నాయకులు సల్ల విజయ్‌కుమార్, మల్లేశ్, సూరయ్య, మధునయ్య, రవి, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

నూతన కార్యవర్గం ఎన్నిక

పాతమంచిర్యాల: ఆల్‌ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ మంచిర్యాల పట్టణ కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నేరేళ్ల అనుదీప్, ఉపాధ్యక్షుడిగా ములకల వినీత్, ప్రధాన కార్యదర్శిగా ఉప్పరి సాగర్, సహాయ కార్యదర్శిగా శెట్టిపల్లి చంద్రశేఖర్ ఎన్నికైనట్లు పార్టీ జిల్లా అధ్యక్షుడు ముల్కల కనుకయ్య తెలిపారు.

జిల్లా కమిటీ ఎన్నిక

మంచిర్యాలటౌన్: ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ మంచిర్యాల జిల్లా కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా ఓరుగంటి సత్యం, ప్రధాన కార్యదర్శిగా ఆవుల శ్రీధర్, కోశాధికారిగా కొండ శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా కలువల శంకర్, ఉప్పులేటి రవి, కలువల అరుణ్ కుమార్, జిల్లా సహాయ కార్యదర్శిగా ఏ.నరేశ్, మోరె రవీందర్, మాసు శివ ఎన్నికయ్యారు.

మహాసభలు విజయవంతం చేయాలి

పాతమంచిర్యాల: జిల్లా కేంద్రంలో ఈ నెల 25, 26, 27 తేదీల్లో నిర్వహించనున్న ఐఎఫ్‌టీయూ రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయాలని యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి తోకల తిరుపతి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ముఖరాం చౌరస్తాలో మహాసభల పోస్టర్ ఆవిష్కరించారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదానం

మంచిర్యాలటౌన్: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో మంగళవారం లయన్స్ క్లబ్ మారుతి నగర్ అధ్యక్షుడు తోట శ్రీనివాస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, వైస్ చైర్మన్ మహేందర్, లయన్స్ క్లబ్ కోశాధికారి వంశీకృష్ణ, సెక్రటరీ క్యాబినెట్ మెంబర్స్ శ్రీనివాస్, పవన్‌కుమార్, కోఆర్డినేటర్ సయ్యద్ అన్వర్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం

మంచిర్యాలటౌన్: మంచిర్యాల వాసవిక్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రి ఎదుట, రైల్వే స్టేషన్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముక్తా శ్రీనివాస్, కొండ చంద్రశేఖర్, అప్పాల శ్రీధర్, నల్మాస్ లావణ్య, కొంకుముట్టి వెంకటేశ్వర్, కాచం సతీశ్, సిద్ధంశెట్టి మధుశ్రీ, కేశెట్టి వంశీకృష్ణ, నలుమాసు ప్రవీణ్, ఎర్రం వెంకటేశ్, సాయివర్దన్ పాల్గొన్నారు.

పంటలు పరిశీలన

చెన్నూర్‌రూరల్: మండలంలోని లంబడిపల్లిలో సాగు చేస్తున్న ఆయిల్‌పాం తోటలు, డ్రాగన్‌ఫ్రూట్, వరి పంటలను మంగళవారం ఏవో కవిత పరిశీలించారు. ఆమె వెంట సర్పంచ్ ఆలోతు లక్ష్మీప్రియ, ఏఈవోలు సాయికృష్ణ, రాజశేఖర్, రైతులు మధుకర్, సాజిత్ ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత

నెన్నెల: నెన్నెల పంచాయతీ పరిధిలోని దుబ్బగూడెంకు చెందిన గంట శంకర్–చిన్నక్క దంపతుల కూతురు శ్యామల కొంత కాలంగా క్యాన్సర్‌తో బాధపడుతోంది. సోషల్ మీడియా ద్వారా విషయం తెలుసుకున్న గొల్లపల్లి ఎంపీటీసీ బొమ్మెన హరీష్‌గౌడ్, నెన్నెల సర్పంచ్ తోట సుజాత, ఉపసర్పంచ్ పుప్పాల అంజన్న స్పందించి రూ.5 వేల నగదును అందజేశారు.

సీసీరోడ్డు పనులు పరిశీలన

మంచిర్యాలరూరల్(హాజీపూర్): మండలంలోని ముల్కల్ల, హాజీపూర్, రాపల్లి గ్రామాల్లో ఈజీఎస్ నిధులతో చేపడుతున్న సీసీరోడ్డు నిర్మాణ పనులను మంగళవారం ఎంపీడీఓ అబ్దుల్‌హై పరిశీలించారు. ఆయన వెంట రైతుబంధు సమితి మండల కన్వీనర్ పూస్కూరి శ్రీనివాస్, మాజీ వైస్ఎంపీపీ మందపల్లి శ్రీనివాస్, సర్పంచులు ఆనె మల్లేశ్, మంచాల శ్రీనివాస్ ఉన్నారు.

బస్సుయాత్ర విజయవంతం చేయాలి

నస్పూర్: కేంద్ర ప్రభుత్వ విధానాలకు నిరసనగా ఈ నెల 25న చేపట్టిన జన చైతన్య బస్సుయాత్రను విజవంతం చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మిడివెల్లి రాజ్‌కుమార్ కోరారు. మంగళవారం బస్సుయాత్ర పోస్టర్ ఆవిష్కరించారు. ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి ఈదునూరి అభినవ్, సీఐటీయూ శ్రీరాంపూర్ ఏరియా అధ్యక్షుడు మిడివెల్లి శంకర్ పాల్గొన్నారు.

పండుగలు ప్రశాంతంగా జరుపుకోవాలి

బెల్లంపల్లి: పండుగలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని వన్‌టౌన్ ఎస్‌హెచ్‌ఓ టి.శంకరయ్య కోరారు. మంగళవారం పద్మశాలి భవన్‌లో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఎస్సై సంతోష్‌కుమార్, ఏఎస్సై తిరుపతి, హిందూ, ముస్లిం మతపెద్దలు పాల్గొన్నారు.

తాండూర్: కులమతాలకు అతీతంగా పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలని సీఐ కె.జగదీష్ కోరారు. మంగళవారం శాంతికమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సమ్మయ్య, స్థానికులు పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరం ప్రారంభం

నెన్నెల: మండలంలోని గొల్లపల్లిలో మంగళవారం సర్పంచ్ ఇందూరి శశికళ కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి భవాని, కార్యదర్శి రంజిత్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

బీజేవైఎం అధ్యక్షుడిగా అంజి

భీమిని: భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం) కన్నెపల్లి మండల అధ్యక్షుడిగా గోమాస అంజిని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పార్టీ కన్నెపల్లి మండల అధ్యక్షుడు బేర రామన్నయాదవ్ తెలిపారు. నాయకులు కొయ్యల ఏమాజీ, కేశవరెడ్డి, సూరం తిరుపతి, రాజులాల్‌యాదవ్ పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

భీమారం: మండలంలోని దాంపూర్‌లో రూ.14లక్షల నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను మంగళవారం సర్పంచ్ భాస్కర్‌రెడ్డి ప్రారంభించారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజ్‌కుమార్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ట్యాక్స్ చెల్లించని వాహనాలు సీజ్

జన్నారం: రోడ్డు టాక్స్ చెల్లించని మూడు ట్రాక్టర్లు, రెండు ట్రాలీలను ఎంవీఐ సీజ్ చేశారు.

పాతనేరస్తుల బైండోవర్

దండేపల్లి: మండంలోని తాళ్లపేట అటవీ రేంజ్ పరిధిలో గతంలో పలు నేరాలకు పాల్పడిన 11 మంది నేరస్తులను ముందస్తు చర్యల్లో భాగంగా దండేపల్లి తహసీల్దార్ హన్మంతరావు ఎదుట మంగళవారం బైండోవర్ చేసినట్లు ఎఫ్ఆర్వో రత్నాకర్‌రావు తెలిపారు.